## క్లుప్తంగా

### పహల్గాం మృతులకు కొవ్వొత్తుల నివాళి



కొవ్వొత్తుల ప్రదర్శనలో పాస్టర్లు

పెద్దపల్లిరూరల్: పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని చర్చి పాస్టర్లు ఖండించారు. పెద్దపల్లిలో బుధవారం కొవ్వొత్తులతో ప్రదర్శనగా బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లారు. మృతులకు నివాళి అర్పించారు. పాస్టర్లు షడ్రక్ కృపారావు, అశోక్, పేతురు, జిల్లామిల్లర్, జాన్, ప్రభాకర్‌రావు, శ్యాం, ఎలియా, డేనియల్, నీలమ్మ ఉన్నారు.

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై నరేశ్

ముత్తారం: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముత్తారం ఎస్సై గోపతి నరేశ్ సూచించారు. మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుధవారం కమ్యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత గంజాయికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, అత్యవసర సమయంలో ప్రజలు డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. రుణాలు ఇస్తామని, గిఫ్టులు గెలుపొందారని వచ్చిన మెసేజీలు, ఆన్‌లైన్ లింకులు ఓపెన్ చేస్తే బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మాయమవుతాయని వివరించారు.

### బుద్ధ జయంతికి ఏర్పాట్లు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట, జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామాల మధ్య హుస్సేనిమియా వాగు ఒడ్డున గల బౌద్ధస్థూపంలో మే 12న బుద్ధ జయంతి నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ధూళికట్ట మాజీ సర్పంచ్, బుద్ధ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్ తెలిపారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలతోపాటు గ్రామ ప్రజల సహకారంతో జయంతికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### కొలనూర్‌లో బీజేపీ బంద్ ప్రశాంతం

ఓదెల: కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ మండలంలోని కొలనూర్ గ్రామంలో బీజేపీ ఇచ్చిన బంద్ పిలుపు ప్రశాంతంగా జరిగింది. బుధవారం గ్రామంలోని దుకాణాలు, హోటళ్లు బంద్ పాటించాయి. పార్టీ నాయకులు పుల్ల సదయ్యగౌడ్, కొంగర అనిల్, కర్రె ప్రభాకర్‌రెడ్డి, నవీన్, సుమన్ పాల్గొన్నారు.

### మహిళా శక్తి టైలరింగ్ ప్రారంభం



టైలరింగ్ ప్రారంభంలో ఎంపీడీవో, ఏపీఎం

ముత్తారం: మండలంలోని ఓడెడ్ మహిళా శక్తి టైలరింగ్ సెంటర్‌ను బుధవారం ఎంపీడీవో సురేశ్, ఐకేపీ ఏపీఎం దొమ్మటి పద్మ ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బడిపిల్లలకు యూనిఫాం దుస్తులు కుట్టించడానికి మహిళలకు టైలరింగ్ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఐకేపీ సీసీలు రాధిక, రాజ్యలక్ష్మి, వీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

ఎలిగేడు: పహల్గాంలో పర్యాటకులను దారుణంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ బుధవారం ఎలిగేడు మండల కేంద్రం బస్టాండు ఆవరణలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎలిగేడు మండల కేంద్రంతోపాటు ధూళికట్ట గ్రామంలో బీజేపీ శ్రేణులు బంద్‌కు పిలుపునివ్వడంతో ఆయా గ్రామాల్లో వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెట్రోల్‌బంక్‌లు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నాయి. బీజేపీ జిల్లా నాయకులు గర్రెపల్లి నారాయణస్వామి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, తిరుపతిగౌడ్, అంజయ్య, దామోదర్‌రావు, రవి, గంగయ్య, పరశురాములుగౌడ్, రాజ్‌కుమార్, కిరణ్, లింగమూర్తి, తిరుపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 'పది' ఫలితాల్లో 'సర్కార్' హవా

• ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించిన విద్యార్థులు

### ఎన్టీపీసీ రామగుండం జెడ్పీ హైస్కూల్



సాయికార్తీక్ ఎలైజా త్రిపుర

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ జెడ్పీ హైస్కూల్‌లో 90శాతం ఉత్తీర్ణత నమోదైంది. జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు కొలనుపాక సాయికార్తీక్ (558), శనిగరపు ఎలైజా (553), ఎల్కటూరి త్రిపుర (544), అన్నూరి అశ్రిత (512), పూర్ణిమా నాయక్(490) మార్కులు సాధించారు.

### ఓదెల మండలంలో..



పర్శ అభిజ్ఞ

ఓదెల: మండలంలోని ఓదెల, కొలనూర్, కనగర్తి, పొత్కపల్లి, గుంపుల హైస్కూళ్లలో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఓదెల మోడల్ స్కూల్లో చదివిన మండలంలోని కొలనూర్‌కు చెందిన పర్శ అభిజ్ఞ 556మార్కులు సాధించింది. వీరిని ఎంఈవో ఎర్ర రమేశ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందించారు.

### ఎలిగేడులో వందశాతం ఉత్తీర్ణత



సాహిత్య ప్రణవి రామ్‌చరణ్

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట, సుల్తాన్‌పూర్, ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఎలిగేడు పాఠశాలలో కోడూరి సాహిత్యకు 549మార్కులు వచ్చాయి. సుల్తాన్‌పూర్ పాఠశాలలో ఇజ్జగిరి ప్రణవికి 516మార్కులు, ధూళికట్ట పాఠశాలలో ఎం.రామచరణ్ 509 మార్కులు, ఎలిగేడు పాఠశాలలో బైకం అక్షయ 485మార్కులు, అడ్డగుంట కాత్యాయని 483మార్కులు, సుల్తాన్‌పూర్ పాఠశాలలో జాతరగొండ సంజనకు 505మార్కులు, తొంటి రిషితకు 494మార్కులు, ధూళికట్ట పాఠశాలకు చెందిన ముక్కెర అక్షితకు 495మార్కులు, కొండ రాఘవకు 487మార్కులు సాధించారు.

### సింగరేణి పాఠశాలలో 98.5శాతం



బి.అక్షర

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో 98.5శాతం ఉత్తీర్ణత నమోదైంది. 64మంది ఉత్తీర్ణులయ్యారు. బి.అక్షర 556 మార్కులు సాధించింది. 12మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.

### పాలకుర్తి మండలంలో 95శాతం



వైష్ణవి

పాలకుర్తి: మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించారు. కన్నాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుప్పాల వైష్ణవి 547 మార్కులు, పాలకుర్తి మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని కోల సాత్విక 545 మార్కులు సాధించారు.

### కాల్వశ్రీరాంపూర్‌లో 97.7శాతం



కావ్య

కాల్వశ్రీరాంపూర్: మోడల్ స్కూల్‌కు చెందిన కావ్య 563 మార్కులు సాధించింది. మండలంలో వివిధ పాఠశాలల్లో 302 మంది పాసై 97.7శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో కూనారం, మంగపేట్, పందిల్ల, గంగారం, తారుపల్లి, మొట్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.

### ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి జెడ్పీ పాఠశాల



కస్తూరి వైష్ణవి

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. కస్తూరి వైష్ణవి 529మార్కులు, అఫ్రీన్ సోఫియా అంజుమ్ 503 మార్కులు సాధించారు. 25 మంది విద్యార్థులకు 23మంది ఉత్తీర్ణులయ్యారు.

### సుల్తానాబాద్ మండలంలో..



ప్రేమ్‌తేజ మోక్షిత్

సుల్తానాబాద్‌రూరల్: కనుకుల, గర్రెపల్లి, సాంబయ్యపల్లి, తొగర్రాయి జెడ్పీహెచ్‌ఎస్, కస్తూర్బాగాంధీ, గురుకుల, మోడల్‌స్కూల్, జ్యోతిబాపూలే పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన ప్రేమ్‌తేజ 582 మార్కులు, మోక్షిత్ 574 మార్కులు సాధించారు.

### కమాన్‌పూర్ మండలంలో..



అక్షర హార్దిక్

కమాన్‌పూర్: మండల పరిధిలోని రొంపికుంట పాఠశాలలో 97.61శాతం, కమాన్‌పూర్ పాఠశాలలో 95.2శాతం, జూలపల్లి పాఠశాలలో 91.6శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రొంపికుంట పాఠశాలకు చెందిన అక్షర 566 మార్కులు, జూలపల్లి పాఠశాలకు చెందిన పెనగొండ హార్దిక్ 562 మార్కులు సాధించారు.

### ఎల్లంపల్లి కేజీబీవీ, రామగుండం గురుకులంలో..



ఎం.కపిల్ బి.శైలజ బి.హరిప్రియ పి.అమూల్య

రామగుండం: అంతర్గాం జెడ్పీ హైస్కూల్‌లో 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం ఏకాంబరం తెలిపారు. ఎం.కపిల్ 541 మార్కులు సాధించాడు. పొట్యాల హైస్కూల్‌లో 42మంది ఉత్తీర్ణత సాధించారు. చెల్లోజు కీర్తన 520 మార్కులు సాధించింది. రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. బి.శైలజ (556), బి.హరిప్రియ (542) మార్కులు సాధించారు. రామగుండం జెడ్పీ హైస్కూల్‌లో 49మంది ఉత్తీర్ణత సాధించారు. ఎల్లంపల్లి కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పి.అమూల్య (549) మార్కులు సాధించింది. రామగుండం ఆదర్శ విద్యాలయంలో 99మంది ఉత్తీర్ణత నమోదవగా నిదా తస్నీమ్ 554 మార్కులు సాధించారు. కుందనపల్లి కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం.సునీతకు 561 మార్కులు వచ్చాయి.

### ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ



పి.శ్రీనిధి

గోదావరిఖనిటౌన్: స్థానిక సప్తగిరికాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో శ్రీనిధి 578, శ్రీతేజ 577మార్కులు సాధించారు. బాలుర గురుకుల పాఠశాలలో శివహర్ష 539, విగ్నేష్ 537, మనోజ్‌కుమార్ 532 మార్కులు సాధించారు. రమేశ్‌నగర్‌లోని బాలికల గురుకుల పాఠశాల(గుంజపడుగు)లో కె.వర్షిణి 565, ఇ.వైష్ణవి 560మార్కులు సాధించారు. స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలలో శ్రీనాథ్‌చారి 508, హేమంత్ 503, జనగామ జెడ్పీహెచ్‌ఎస్‌లో విగ్నేష్ 459, జెడ్పీహెచ్‌ఎస్ గోదావరిఖని బాలికల పాఠశాలలో లలిత 531, నవ్య 508 మార్కులు, ఉర్దూ మీడియం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సాహీద 481 మార్కులు సాధించారు.

### ముత్తారంలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



శ్రీవైష్ణవి టి.సహస్ర ఎల్.స్వాతి అక్షయ

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, ముత్తారం, పోతారం జెడ్పీ పాఠశాలలు, ముత్తారం కేజీబీవీలో వందశాతం ఫలితాలు వచ్చాయి. ముత్తారం కేజీబీవీలో కె.శ్రీవైష్ణవి 557మార్కులు, టి.సహస్ర 555, మోడల్ స్కూల్‌కు చెందిన ఎల్.స్వాతి 547, అక్షయ 545, అభిగన 532, గణేశ్ 529, వైష్ణవి 523మార్కులు సాధించారు. కేజీబీవీలో సాయికీర్తన 543, సాయిశరణ్య 528, అశ్విత 514, అక్షయ 513, కీర్తన 511, నవ్య 510, హాసిని 505, ప్రణవి 503, ముత్తారం జెడ్పీ పాఠశాలలో ఇంద్రాణి 529, లక్కారంలో సంయుక్త 521, ఓడెడ్‌లో చైతన్య 520, అడవిశ్రీరాంపూర్‌లో రాంచరణ్ 509మార్కులు సాధించారు.

### పెద్దపల్లి మండలంలో పది స్కూళ్లలో 100శాతం



ఐశ్వర్య రూపప్రియ

పెద్దపల్లిరూరల్: మండలవ్యాప్తంగా 10పాఠశాలల విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారు. రంగంపల్లి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విశ్వశ్రీ 586మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. పెద్దపల్లి మండలంలోని 18 పాఠశాలల నుంచి 556 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 96.94శాతం ఉత్తీర్ణులయ్యారు. మహాత్మజ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన రిషిత (566), రాఘవాపూర్‌కు చెందిన జాహ్నవి 529, కొత్తపల్లికి చెందిన అమూల్య 525, పెద్దపల్లి బాలికల హైస్కూల్‌కు చెందిన శ్రావణి 552, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దపల్లి నుంచి షేక్ షాహీద్ 509, పెద్దబొంకూర్‌కు చెందిన దీపిక 508, రక్షిత్ కుమార్ 508, మారెడుగొండకు చెందిన రిశ్వంత్ 505, రాగినేడుకు చెందిన రంజిత్ 490, మూలసాలకు చెందిన అనుహూల్‌రెడ్డి 469, పెద్దపల్లి బాయ్స్ హైస్కూల్ నుంచి బోయిని అఖిల్ 513, తుర్కలమద్దికుంట నుంచి శ్రీచరణ్‌తేజ 530, హన్మంతునిపేట నుంచి అక్షయ 518, రంగాపూర్ నుంచి నవ్యశ్రీ 535, బ్రాహ్మణపల్లి నుంచి పర్శ హర్షిణి 528, అప్పన్నపేట నుంచి అభిషన్ 538, బొంపల్లి నుంచి అక్షయ 485 మార్కులు సాధించారు.

### జూలపల్లిలో..



అనూష శ్రీహర్షిణి

జూలపల్లి: మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 175మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉన్నత పాఠశాల నుంచి అనూష 560, తేలుకుంట కేజీబీవీ నుంచి శ్రీహర్షిణి 553మార్కులు సాధించింది.

### యైటింక్లయిన్‌కాలనీ..



డి.శ్రీజ

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వడివిజన్ న్యూమారేడుపాక నర్సింహాపురం ప్రభుత్వ పాఠశాలలో 97శాతం ఉత్తీర్ణత, శ్రీవర్షిణికి510, రామగిరి మండలం చందనాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 90శాతం ఉత్తీర్ణత, డి.శ్రీజకు 557, సంజనకు 533, సుందిళ్లలో 94శాతం ఉత్తీర్ణత, సిద్ధార్థకు 500 మార్కులు వచ్చాయి. వెంకట్రావుపల్లిలో 87శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### ఆర్జీ–2 ఏరియాలో రికార్డుస్థాయి ఉత్పత్తి



మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో ఆర్జీ–2 ఏరియాలో ఏప్రిల్‌లో రికార్డుస్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం బండి వెంకటయ్య పేర్కొన్నారు. ఆర్జీ–2 జీఎం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎం మాట్లాడారు. ఏప్రిల్‌లో 2.28లక్షల టన్నుల లక్ష్యానికిగాను 4.99లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 219శాతం బొగ్గు వెలికితీశామని తెలిపారు. అలాగే ఏరియాలో 110శాతం ఓబీ వెలికితీసినట్లు వివరించారు. ఓసీపీ–3 సీహెచ్‌పీ ద్వారా 8.95లక్షల టన్నుల బొగ్గును రైల్వేద్వారా రవాణా చేశామని వెల్లడించారు. రానున్న వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. వేసవిలో ఉద్యోగుల ఆరోగ్యం కోసం ఓఆర్‌ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామన్నారు. పోతన కాలనీలో కమ్యూనిటీ హాల్, వాకింగ్ ట్రాక్, గ్రంథాలయం ఏర్పాటు చేశామని, త్వరలో సీఅండ్‌ఎండీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్‌వోటూ జీఎం రాముడు, ఏజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర పాల్గొన్నారు.

### రక్షణ చర్యల పరిశీలన



అధికారులతో సేఫ్టీ జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–5 ఓసీపీని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. ఆయన రక్షణ చర్యలను పరిశీలించారు. బ్లాస్టింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, సాయిప్రసాద్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, కాలరీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

### ఆర్జీ–1 ఏరియాలో సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపును జీఎం లలిత్‌కుమార్ బుధవారం రాత్రి ప్రారంభించారు. స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో పలు పోటీలను ప్రారంభించారు. పర్సనల్ డీజీఎం కిరణ్‌బాబు, యూనియన్ నాయకులు పోశం, సీనియర్ పీవో హన్మంతరావు పాల్గొన్నారు.

**చలివేంద్రాలు ఏర్పాటు**

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కనుకుల, తొగర్రాయి ఎక్స్‌రోడ్డు వద్ద బుధవారం తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. వ్యవస్థాపకులు మనోజ్‌గౌడ్, నాయకులు రామారావు, వాసు, రామచంద్రారెడ్డి ఉన్నారు.

## 'పది' ఫలితాల్లో ట్రినిటి విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన కార్తీక్ 592 మార్కులు, క్రిషిత 591 మార్కులు సాధించారు. పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ట్రినిటి విద్యాసంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.

## సంక్షిప్త వార్తలు

• **ఉద్యోగ మేళాకు స్పందన**

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు యువత నుంచి స్పందన వచ్చింది. హైదరాబాద్‌లోని ఎంఎస్‌ఎన్ లాబోరేటరీస్ వారు బుధవారం ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాకు 50మంది హాజరయ్యారు. కాగా పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించగా 12 మంది అర్హత సాధించినట్లు సంస్థ హెచ్‌ఆర్ శేఖర్ తెలిపారు. వీరందరికీ నియామక పత్రాలు అందజేసి ఉద్యోగాల్లోకి తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. లాబోరేటరీస్ ఉద్యోగి నిజాముద్దీన్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ ఉన్నారు.

• **సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ**

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ కార్మికులకు బుధవారం సీఐటీయూ పెద్దపల్లి జిల్లాశాఖ ఆధ్వర్యంలో మేడే కరపత్రాలను పంపిణీ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ హాజరై కార్మికులకు మేడే ప్రాముఖ్యత గురించి వివరించారు. మే ఒకటో తేదీ ప్రపంచ కార్మికదినోత్సవాన్ని కార్మిక హక్కుల కోసం జరిగిన పోరాట దీక్షా దినోత్సవంగా నిర్వహించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో మేడే పండుగను కార్మిక వర్గాలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

• **హుండీలో సొమ్ము చోరీ**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడులోని నాగలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున హుండీ పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి హుండీ తాళం పగులగొట్టి అందులో భక్తులు వేసిన కానుకలు, నగదు ఎత్తుకెళ్లారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

• **కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ లేదు**

గోదావరిఖని: కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణలేదని టీఆర్‌ఎస్‌డీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. స్థానిక మమత హాస్పిటల్‌ను తనిఖీ చేయడం కోసం వచ్చిన జిల్లా ప్రభుత్వ అధికారి అన్నప్రసన్నకుమారి విధులకు ఆటంకం కలిగించి, స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలతో మహిళా ప్రభుత్వ వైద్యాధికారితో దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యం చేయడాన్ని ఆయన ఖండించారు.

• **బైక్‌పై నుంచి పడి మహిళ మృతి**

పెద్దపల్లిరూరల్: బసంత్‌నగర్ నుంచి పెద్దపల్లికి వస్తుండగా బైక్‌పై నుంచి జారి పడి శింకు కుమారి (36) మరణించింది. బసంత్‌నగర్‌కు చెందిన శ్యాం నారాయణ, తన భార్య కుమారితో కలిసి పెద్దపల్లికి బైక్‌పై వస్తున్నారు. పట్టణంలోని తెనుగువాడ ప్రాంతానికి చేరుకుంటుండగా బైక్‌పై నుంచి జారి కింద పడింది. గాయాలు కావడంతో వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించిందని ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు.

• **నేడు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం**

సుల్తానాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వేసవి శిక్షణ శిబిరం గురువారం ప్రారంభించనున్నట్లు ఇంటర్నేషనల్ ఖోఖో క్రీడాకారులు గెల్లు మధుకర్ తెలిపారు. శిబిరం ప్రారంభానికి డీవైఎస్‌వో సురేశ్ హాజరవుతారని, శిబిరంలో బాల, బాలికలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 'గురుకుల' విద్యార్థుల ప్రతిభ



అజయ్‌కుమార్ సాత్విక్‌రాజ్ సంజన

మంథని: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. అజయ్‌కుమార్ 573, అభినవ్ 566, ఆర్.కౌశిక్ భార్గవ్ 563మార్కులు సాధించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సాత్విక్‌రాజ్ 562, బేర ఆదిత్యతేజ్ 561, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి సంజన 561మార్కులు సాధించారు.

## టిఫిన్ సెంటర్ నిర్వాహకుడి కుమారుడి ప్రతిభ



జ్యోతినగర్: ఎన్టీపీసీలోని రాజీవ్ రహదారి సమీపంలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న కొలనుపాక శ్రీధర్–స్వరూప దంపతుల కుమారుడు, ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జెడ్పీహైస్కూల్ విద్యార్థి సాయికార్తీక్ 558 మార్కులు సాధించి ఔరా అనిపించాడు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న గుర్తింపు సంఘం నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు కోరారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం పలు సమస్యలపై మాట్లాడారు. వకీల్‌పల్లిగనిలో కంటిన్యూస్ మైనర్‌లో షిఫ్ట్ టైమింగ్ మార్చాలన్నారు. పార్క్ నుంచి కృషిభవన్ వరకు డబుల్‌రోడ్డు వేసి మధ్యలో డివైడర్ వేయాలని కోరారు. వీటితో పలు సమస్యలను జీఎం వెంకటయ్య దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. యూనియన్ నాయకులు రాజరత్నం, రవీందర్, శ్యాంసన్, సాంబశివరావ్, రవికుమార్, మామిడి మహేందర్ పాల్గొన్నారు.

## బూడిద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని అక్బర్‌నగర్ గ్రామ సమీపంలోని ఎన్టీపీసీ యాష్‌పాండ్ పైపు పగిలి 23న బూడిదతో ఇళ్లను ముంచెత్తిన విషయం తెలిసిందే. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ గృహాలు పనికిరాకుండా మారితే పూర్తిగా కూల్చేసిన తర్వాత వారికి ఇందిరమ్మ పథకంలో భాగంగా రూ.5లక్షల పరిహారం అందజేస్తానన్నారు. ఒకవేళ ఇదే గృహానికి కాంక్రీట్ పైకప్పు వేసుకోవాలనుకునే వారికి ఎన్టీపీసీ తరఫున రూ.లక్ష పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పైపు పగిలి బూడిదతో ముంచెత్తిన గృహాల వెనుక వైపు రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఎన్టీపీసీ అధికారులను ఆదేశించారు. ఎన్టీపీసీ ఉన్నతాధికారులు సిగ్దర్, సత్రూనాయక్, కాంట్రాక్టర్ కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, అయోధ్యసింగ్‌ఠాకూర్, కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షురాలు నాజియా సుల్తానా, సంగనవేణ శేఖర్, జక్కుల నారాయణ, ముంతాజ్ అహ్మద్, అహ్మద్ ఉన్నారు.

## స్టేడియంలో లాన్‌టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని: స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడాకారుల కోసం లాన్‌టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. బుధవారం ఆర్జీ–1 ఏరియా స్ట్రక్చర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌కు పలు సమస్యలు వివరించగా సానుకూలంగా స్పందించారు. నాయకులు ఆరెల్లి పోశం, అశ్విత, మహేశ్, సురేశ్, మల్లికార్జున్, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, అన్ని విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.